క్లుప్తంగా

ఓటేయాలంటే నడవాల్సిందే..



మద్నూర్(జుక్కల్) : ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు ప్రచారం చేసినా దూరప్రాంతాల వారికి సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారు. డోంగ్లీ మండలంలోని లింబుర్‌వాడి గ్రామస్తుల పరిస్థితి ఇది. డోంగ్లీ మండలంలోని లింబుర్‌వాడి గ్రామంలోని ఓటర్లు సమీపంలోని లింబుర్ గ్రామంలోని పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేయాలి. కాని రోడ్లు లేని కారణంగా సోమవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా లింబుర్‌వాడి గ్రామస్తులు బైక్‌లపై, ఆటోల్లో, నడుచుకుంటు లింబుర్‌కు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్నారు. రోడ్డులేక అవస్థలు పడుతున్నామని వారు వాపోయారు.

కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఖాయం



బాన్సువాడ : బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఖాయమని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. కాంగ్రెస్ నాయకులు మోరెల్ శ్రీనివాస్‌రావు, పాత బాలకృష్ణ, నార్ల రఘు, నందు, భాస్కర్ తదితరులున్నారు.

శివాలయంలో బీబీ పాటిల్ పూజలు



మద్నూర్(జుక్కల్) : డోంగ్లీ మండలంలోని సిర్పూర్‌లో జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, వారి కుటుంబ సభ్యులు గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ఆయన, కుటుంబ సభ్యులు పోలింగ్ బూత్‌కి వెళ్లి ఓటు వేశారు. ఆయనతో పాటు వారి కుటుంబీకులు శంకర్ పటేల్, అరుణపటేల్, అభిషేక్ పటేల్, వచన పటేల్ తదితరులున్నారు.

ఓటుకు దూరమయ్యారు..



పార్శి సంతోష్

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణానికి చెందిన పార్శి సంతోష్ (ఓటర్ కార్డు నంబర్: ఎస్‌హెచ్‌టి0730747) అనే ఓటరు తన ఓటును అకారణంగా తొలిగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసిన సంతోష్ ఓటును పార్లమెంట్ ఎన్నికల సమయానికి తొలగించారు. దీంతో ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డిని కలిసి గోడు వెల్లబోసుకున్నారు. పట్టణానికి చెందిన సుకన్య ఓటు గల్లంతైంది.

రాజంపేటలో..

రాజంపేట : రాజంపేట మండల కేంద్రానికి చెందిన కమ్మరి శ్రీనివాస్ ఓటేసేందుకు వెళ్లగా లిస్ట్‌లో పేరు లేకపోవడంతో అధికారులు అనుమతించలేదు. దీంతో స్థానిక తహసీల్దార్, బీఎల్‌వోలకు ఫిర్యాదు చేయగా మాట దాటేశారని 'సాక్షి'తో పేర్కొన్నారు.

ముత్యంపేటలో ఉద్రిక్తత



దోమకొండ: ముత్యంపేట గ్రామంలో సోమవారం ఎన్నికల సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. ఎస్సై గణేశ్ ఆధ్వర్యంలో పోలీసులు పోలింగ్ కేంద్రం వద్ద గ్రామానికి చెందిన ఇద్దరు యువకులపై చేయి చేసుకున్నారు. దీంతో అక్కడే ఉన్న గ్రామస్తులు పోలీసుల తీరును నిరసిస్తూ ఎస్సై గణేశ్,పోలీసులతోవాగ్వాదానికి దిగారు. ఇరువర్గాల మధ్య అరగంట పాటు వాగ్వాదం నెలకొంది. అదనపు బలగాలువచ్చి ఇరువర్గాలను శాంతింపజేశాయి. నిబంధనలకు విరుద్ధంగా యువకులు గుమిగూడినందున వారి ని చెదరగొట్టినట్లు ఎస్సై గణేష్ వివరించారు.



లింగంపేటలో వృద్ధులను తీసుకెళ్తున్న వలంటీర్లు

గోపాల్‌పేట్‌లో క్యూలో మహిళలు

కొండాపూర్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద బారులు

పట్టణంలో, మాచారెడ్డిలో, చిన్నమల్లారెడ్డిలో ఓటేసిన వృద్ధులు



పాల్వంచ మండలం భవానీపేటలో ఓటర్ల క్యూ

చిన్నమల్లారెడ్డిలో..

ఓటేసిన కాంగ్రెస్ నాయకుడు గంపకృష్ణ కుటుంబం

పోలింగ్ కేంద్రాలకు ఓటేసేందుకు వస్తున్న వృద్ధులు

ఎల్లారెడ్డి జెడ్పీ బాలికల పాఠశాలలో..

ప్రశాంతంగా పోలింగ్..



ధర్మారెడ్డిలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



బాన్సువాడలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి రమేశ్ రాథోడ్



బాన్సువాడలో, కామారెడ్డి పట్టణంలో తొలిసారి ఓటేసిన యువతులు

దివ్యాంగురాలు



జిల్లా కేంద్రంలో క్యూలో ఓటర్లు



పట్టణంలో ఓటేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్ దంపతులు



తాడ్వాయి మోడల్ పోలింగ్ బూత్‌లో ప్రజలు



తాడ్వాయిలోని చిట్యాలలో మధ్యాహ్నం ఎండ కారణంగా బోసిపోయిన పోలింగ్ కేంద్రం



పోచారంలో ఓటేసిన బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భాస్కర్‌రెడ్డి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది.ధర్మారెడ్డి, గోపాల్‌పేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచి ఓటర్లు బారులు తీరారు.

బీబీపేట : మండల కేంద్రంతో పాటు 11 గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 11 గ్రామాల్లో పురుషులు 7,869 మంది ఓటు హక్కును వినియోగించుకోగా మహిళలు 8,676 మంది ఓటు వేశారు. మండలవ్యాప్తంగా 80.05 శాతంగా ఓటు నమోదైంది.

కామారెడ్డి రూరల్ : మండలంలో సోమవారం నిర్వహించిన లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మాచారెడ్డి : మాచారెడ్డి, పాల్వంచ మండలాల్లో లోక్ సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం మాచారెడ్డి, పాల్వంచ మండలాల్లో ఓటర్లు ఉదయం 6 గంటల నుంచే బారులు తీరారు. అక్కాపూర్ లో 95ఏళ్ల బామ్మ పొన్నాల లక్ష్మి ఓటేశారు. మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

రాజంపేట : రాజంపేట మండలంలో సోమవారం లోక్ సభ ఎన్నికలు ప్రశాంతగా ముగిసాయి. రాజంపేట మండల కేంద్రంలో 4,505 ఓటర్లుకు గాను 3,470 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రంలో సుమారు 77 శాతం నమోదు కాగా మండలం మొత్తంగా 70 శాతం పైగా ఓటింగ్ జరిగిందని అధికారులు తెలిపారు.

బాన్సువాడలో పది నిమిషాలు ఆలస్యంగా..

బాన్సువాడ : బాన్సువాడ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గంలోని బాన్సువాడ, బీర్కూర్, నస్రూల్లాబాద్, వర్నీ, కొటగిరి, రుద్రుర్, పొతంగల్, చందూర్, మోస్రా మండలాల్లో ఎన్నికలు సజావుగా జరిగాయి. బాన్సువాడ పట్టణంలో 240, 224 పోలింగ్ కేంద్రాలో వీవీ ప్యాడ్‌లు మోరయించడంతో 10 నిమిషాలు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ రాథోడ్ సందర్శించారు. బాన్సువాడ నియోజకవర్గంలో 1,96,826 మంది ఓటర్లున్నారు. ఇందులో సాయంత్రం 5 గంటల వరకు 73.99 శాతం మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బాన్సువాడలో పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం భాస్కర్‌రెడ్డి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని 32 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమైంది. అన్నికేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ రహీమొద్దీన్, ఆర్ఐ లక్ష్మణ్, ఎస్సై వెంకటేశ్వర్లు పరిశీలించారు.

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఆయా గ్రామాల్లో 42 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. లింగంపేటలో సాయంత్రం 6 వరకు 70 శాతంపైగా పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండలంలో పార్లమెంటు ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఎండ తీవ్రత తక్కువగా ఉండడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓటర్లు ఓటు వేసేందుకు వచ్చారు. నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ 74.74 శాతంగా నమోదైంది.

బాన్సువాడ రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ చిన్నపాటి ఘటనలు మినహా ప్రశాంతంగానే జరిగింది. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులతో పోలింగ్ సరళిపై ఆరాతీశారు. పోచారం భాస్కర్‌రెడ్డి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండలంలో 21 గ్రామలకు 25 పోలింగ్ బూత్‌లకు గాను మొత్తం 16524 మంది ఓటర్లు ఉండగా అందులో 12404 మంది ఓటేశారు. మొత్తం 76.04 శాతం ఓట్లు నమోదైందని అధికారులు పేర్కొన్నారు.

మద్నూర్(జుక్కల్) : నియోజకవర్గంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 75.83 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 8 మండలాల్లో 75.83 శాతం ఓటింగ్ జరిగిందన్నారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలో ఎండ్రియాల్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇన్‌చార్జి బాణాల లక్ష్మారెడ్డి, కన్‌కల్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంరెడ్డి, కన్‌కల్‌లో ఎంపీపీ కొడిరవి, ఎర్రాపహాడ్‌లో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సతీమణి మంజుల ఓటేశారు.

పిట్లం(జుక్కల్): మండలంలో సోమవారం ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. వికలాంగులు ఇబ్బందులు పడకుండా వీల్ చైర్‌లను ఏర్పాటు చేయడంతో వారు వెళ్లడానికి ర్యాంపులను నిర్మించారు. పిట్లంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఓటేశారు.

బాన్సువాడ రూరల్‌లో..

బాన్సువాడ రూరల్ : మండలంలో ఓటర్లు ఉత్సాహంగా ఓటేశారు. వయో వృద్ధులు, వికలాంగులు, రోగులు, బాలింతలు కూడా చంటిబిడ్డలతో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటేశారు.

మద్నూర్(జుక్కల్) : మండలంలో ఉదయమే పోలి ంగ్ ప్రారంభమైనట్లు నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని 22వ పోలింగ్ బూత్‌లో ప్రారంభం నుంచి ఈవీఎం మిషన్ పని చేయక గంట పాటు ఓటర్లు వేచిచూశారు.

కామారెడ్డి టౌన్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఓటర్లు 7 గంటల నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పట్టణంలోని 265, 266 పోలింగ్ కేంద్రంలో మాక్ పోలింగ్‌లోనే ఈవీఎంలు మొరాయించడంతో వాటిని మార్చారు. మధ్యాహ్నం నుంచి కాస్త ఓటింగ్ తగ్గుముఖం పట్టింది. సాయంత్రం 4 తర్వాత నెమ్మదిగా పోలింగ్ జరిగి ఆరు గంటలకు ముగిసింది.

ఓటు వేసిన ప్రముఖులు

మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ 227 పోలింగ్ బూత్‌లో, అలాగే బీజేపీ రాష్ట్ర నేత మురళీదర్ గౌడ్ దంపతులు ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలోని కేంద్రంలో, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తమ ఓటును వినియోగించుకున్నారు.



దోమకొండలో ఓటు వేసేందుకు నిలబడిన ప్రజలు



దోమకొండలో ఓటేసిన ఎంపీపీ శారద, యువకులు



బిచ్కుందలో తల్లిని తీసుకెళ్తున్న కొడుకు

అంకోల్ క్యాంప్‌లో..



బాన్సువాడలో మహిళా పోలింగ్ కేంద్రంలో క్యూ



ఎల్లారెడ్డి పట్టణంలో తొలిసారి ఓటేసిన అక్కాచెల్లెళ్లు

దివ్యాంగుడు



దేవునిపల్లిలో సాయంత్రం పోలింగ్ కేంద్రం మూసివేత



ఓటేసేందుకు వస్తున్న దివ్యాంగులు



కామారెడ్డి పట్టణంలో సెల్ఫీ పాయింట్ వద్ద అక్కాచెల్లెళ్లు



పిట్లంలో చిన్నారులతో వచ్చి ఓటేసిన దంపతులు



పిట్లం దివ్యాంగుడిని తీసుకొస్తున్న వలంటీర్లు



కాద్లాపూర్‌లో..



జుక్కల్‌లో ఓటర్ల క్యూ



మద్నూర్ బాలుర పాఠశాలలో ఓటర్ల బారులు



కోనాపూర్ గ్రామంలో ఓటర్ల క్యూ



జల్దిపల్లిలో ఓటేసిన గ్రామస్తులు



పెద్దకొడప్‌గల్ పోలింగ్ బూత్ వద్ద బారులు



ఓటేసిన ఎంపీపీ కవితవిజయ్, ఎంపీపీ కొడి రవి



పట్టణంలో ఓటేసిన యువకుడు, ఓ కుటుంబం

పోలింగ్ సరళి పరిశీలన

జిల్లావ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిని ఎమ్మెల్యేలు, ఆయా పార్టీల ఎంపీ అభ్యర్థులు, ముఖ్య నాయకులు పరిశీలించారు. గంటగంటకు పోలింగ్ శాతాన్ని తెలుసుకున్నారు. ప్రజలకు ఓటు వేసేలా అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు.



గోపాల్‌పేట్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు



మహమ్మద్ నగర్‌లో మాట్లాడుతున్న వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి



మద్నూర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే సింధే



మద్నూర్‌లో పోలింగ్ తీరును తెలుసుకుంటున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార



గోర్గల్‌లో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు..



బోర్లంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రావు..